This Question Paper contains 4 Printed Pages.

**22T(A)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ప్రశ్నాపత్రం చదువుకోవడానికి **15** నిముషాలు, జవాబులు వ్రాయడానికి **2.30** గం.లు కేటాయించబడింది.
2. **పార్టు–A** ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు వ్రాయాలి.
3. **పార్టు–A** ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చు.
4. **Map** మరియు **పార్టు–B** (బిట్ పేపర్) లను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 30***

*4×1=4*

## SECTION - I

**సూచనలు :**

1. క్రింది **నాలుగు** ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

1. స్వాతంత్ర భారత తొలి సంవత్సరములలో నాయకుల ముందున్న ప్రధాన సవాళ్ళు ఏవి?

2. ఐక్యరాజ్యసమితి యొక్క ఏవైనా రెండు ఉద్దేశ్యములను తెలపండి.

3. నైజీరియా డెల్టాలో యథేచ్ఛగా సాగుతున్న చమురు వెలికితీతవల్ల ఉత్పన్నమయిన సమస్యలు ఏవి?

4. శాంతి యొక్క ఆవశ్యకతను తెలుపుతూ రెండు నినాదాలు రాయండి.

## SECTION - II

5×2=10

**సూచనలు:**

1. క్రింది **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

**5.** "భారత రాజ్యాంగం కాలానుగుణంగా మార్పులకు లోనయ్యే ఒక సజీవ జీవన పత్రము" అన్న వ్యాఖ్యతో నీవు ఏకీభవిస్తావా? మీ జవాబును సమర్థించుకోండి.

**6.** వియత్నాంలోని విద్యావిధానం అక్కడ జాతీయవాద భావాల ఆవిర్భావానికి ఏవిధంగా దోహదపడింది?

**7.** క్రింద యివ్వబడిన గ్రాఫ్‌ను విశ్లేషించి మీ పరిశీలనను వ్రాయుము.




గ్రాఫ్: అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

**8.** క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.




(i) సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో నిర్మించబడింది?

(ii) నర్మదా నదిపై కట్టే ఆనకట్టలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం ఏది?

**9.** "సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అస్థిరతకు కారణమవుతున్నాయి." – దీనిపై వ్యాఖ్యానింపుము.

## SECTION - III

*4×4=16*

**సూచనలు:** 1. క్రింది **నాలుగు** ప్రశ్నలకు జవాబులు రాయండి.

2. ఈ ప్రశ్నలకు అంతర్గత ఎంపిక (internal choice) కలదు

3. ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

**10. (A)** 'సమాచార హక్కు చట్టము ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు దర్పణము' – వివరించండి.

**(లేదా)**

**(B)** భారత్, చైనాల మధ్య శాశ్వత శాంతి నెలకొనటానికి ఆ దేశాలు ఎటువంటి చర్యలు తీసుకోవాలి?

**11. (A)** జర్మనీలో నాజీయిజం ప్రాబల్యం గురించి వివరించండి.

**(లేదా)**

**(B)** బహులార్థ సాధక పథకాల నిర్మాణం వల్ల కలిగే లాభనష్టాలను బేరీజు వేయండి.

**12. (A)** ఈ క్రింది కాలపట్టిక సహాయంతో దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానమిమ్ము.

(*a*) రెండవ ప్రపంచ యుద్ధమునకు తక్షణ కారణమేమి?

(*b*) అమెరికా ఎప్పుడు రెండవ ప్రపంచ యుద్ధములోనికి ప్రవేశించింది?

(*c*) వైమర్ రిపబ్లిక్ ఏ దేశమునకు చెందినది?

(*d*) 1941లో సంభవించిన ఏవేని రెండు సంఘటనలు వ్రాయండి.

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

**(లేదా)**

**(లేదా)**

**(B)** ఈ క్రింది రేఖాచిత్రం ఆధారంగా దిగువ ఇచ్చిన ప్రశ్నలకు తగు సమాధానములు వ్రాయుము.

**రాజ్యాంగ సవరణలు**




సంవత్సరము

(a) భారత రాజ్యాంగం ఎప్పటి నుంచి అమలు లోనికి వచ్చింది?

(b) ఏ దశాబ్దంలో అతి ఎక్కువ రాజ్యాంగ సవరణలు జరిగాయి?

(c) రాజ్యాంగమును ఎందుకు సవరించాలి?

(d) 1951–1980 మధ్య కాలంలో మొత్తం ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగాయి?

**13. (A)** మీకిచ్చిన ప్రపంచ పటంలో ఈ క్రింద ఇవ్వబడిన ప్రాంతాలను గుర్తించండి.

1. ప్రపంచ న్యాయస్థానం ప్రధాన కార్యాలయం గల నగరం
2. ఇంగ్లాండు రాజధాని
3. 'డచ్ ఈస్ట్ ఇండీస్' గా పిలవబడిన దేశము
4. డాంజింగ్ ఓడరేవు గల దేశము

**(లేదా)**

**(B)**
1. బీజింగ్
2. ఉత్తర కొరియా
3. ఇటలీ
4. అలస్కా

---